## Family Court at Warangal











**An Initiative of the High Court for the State of Telangana.**

Under the guidance of Hon'ble Sri Justice P. Naveen Rao, Judge, High Court for the State of Telangana & Administrative Judge of Warangal District..

# Family Courts

Model Courts with Modern Amenities

**https://districts.ecourts.gov.in/warangal**

# Family Courts

Family Courts are established under the Family Courts Act, 1984. The Act confers the power and jurisdiction on the Family Courts which are exercised by the District Court or Subordinate Civil Courts in their suits and proceedings.

The Family Courts can deal with:

- A Suit or proceeding for the decree of nullity of marriage, or restitution of conjugal rights, or for the dissolution of the marriage between the parties;
- A Suit or proceeding for determining the validity of a marriage or matrimonial status of a person;
- A Suit or proceeding in the matter related to the properties between the parties to a marriage;
- A Suit or proceeding for an injunction or order arising out of a marriage;
- A Suit or proceeding for declaring the legitimacy of a person;
- A Suit or proceeding for maintenance;
- A Suit or proceeding for the guardianship of the person, or custody of a minor.




The Family Courts also have the power to exercise a Jurisdiction which is exercised by a Magistrate of the First Class under Chapter IX of the Code of Criminal Procedure, 1973 and such other Jurisdiction as provided by any other law or enactment.

### Difference between regular Courts and Family Courts

First and obvious difference is that the Family Courts are established to exclusively deal with the matters relating to marriage and family affairs. Apart from that, all the provision of the Code of Civil Procedure, 1908 are applied for the enforcement of the order of a Family Court.

The Family Courts are established with a view to promoting conciliation in secure speedy settlement of disputes relating to marriage and family affairs.

Counselling and conciliation are the two pillars on which the whole structure of Family Court is built upon, and for the parties involved in the family disputes to arrive at amicable solution, the environment of the Family Courts shall be stress-free and inviting harmony between the parties. Further most of the times the parties involved come with their toddlers and young children. For these children, the dispute between their parents itself is mentally taxing. The Court environment shall not pose any further trauma to them. For this the Hon'ble Supreme Court of India has issued certain guidelines as to how the Family Court environment should be, and the District Courts have been instructed to follow those guidelines.

### Facilities provided at the Family Court:

- Counselling rooms: The Counselling rooms with peaceful environment are where the parties can discuss their issues and the counsellor can address the issues and advise the parties.
- Crèche for the toddlers,
- Baby feeding room,
- Children play area,
- Separate washrooms for women and their children.
- Video Conferencing facility to record evidence.

## వరంగల్ కుటుంబ న్యాయస్థానం











**తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం వారి**

**చొరవతో**

గౌరవనీయులైన శ్రీ జస్టిస్ పి. నవీన్ రావు,

న్యాయమూర్తి, తెలంగాణ రాష్ట్ర హైకోర్టు &

వరంగల్ జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి ఆధ్వర్యంలో.

# కుటుంబ న్యాయస్థానాలు

### ఆధునిక సదుపాయాలతో

### ఆదర్శ న్యాయస్థానాలు

https://districts.ecourts.gov.in/warangal

## కుటుంబ న్యాయస్థానాలు

కుటుంబ న్యాయస్థానాల చట్టం, 1984 అనుసరించి కుటుంబ న్యాయస్థానాలు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లా మరియు సబార్డినేట్ న్యాయస్థానాలకు వాటి పరిధిలోని దావాలపై వర్తించే అధికార పరిధులను ఈ చట్టము కుటుంబ న్యాయస్థానాలకు కల్పిస్తుంది.

కుటుంబ న్యాయస్థానాలు చేపట్టే అంశాలు:

- ★ వివాహాన్ని రద్దు చేసే , లేదా దాంపత్య హక్కులను పునరుద్ధరించే, లేదా కక్షిదారుల మధ్య వివాహాన్ని రద్దు చేసే దావాలు;
- ★ వివాహానికి సంబంధించిన పార్టీల మధ్య ఉన్న ఆస్తులకు సంబంధించిన విషయంలో దావా లేదా విచారణ;
- ★ వివాహం నుండి ఉత్పన్నమయ్యే ఇంజంక్షన్ లేదా ఆర్డర్ కోసం వేసే దావాలు లేదావిచారణ;
- ★ ఒక వ్యక్తి యొక్క చట్టబద్ధతను ప్రకటించడానికి దావా లేదా విచారణ;
- ★ భరణం కోసం వేసే దావా;
- ★ వ్యక్తి యొక్క సంరక్షకత్వం లేదా మైనర్ యొక్క కస్టడీ కోసం వేసే దావా లేదా విచారణ.

క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 లోని తొమ్మిదవ అధ్యాయం కింద ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌కి ఉండే అధికార పరిధి, ఇతర చట్టాలు కల్పించే అధికార పరిధులు కూడా కుటుంబ న్యాయస్థానాలకు కల్పించబడ్డాయి.

### సాధారణ న్యాయస్థానాలు మరియు కుటుంబ న్యాయస్థానాల మధ్య వ్యత్యాసం

మొదటి మరియు స్పష్టమైన వ్యత్యాసం ఏమిటంటే, కుటుంబ న్యాయస్థానాలు వివాహ సంబంధిత, కుటుంబ సంబంధిత వ్యాజ్యాలను పరిష్కరించేందుకు ఏర్పడ్డాయి. వీటితో పాటుగా, సివిల్ ప్రొసీజర్ కోడ్, 1908 లోని అన్ని నిబంధనలు కుటుంబ న్యాయస్థానాలకు కూడా వర్తిస్తాయి.

వివాహ, కుటుంబ సంబంధిత వివాదాలలో రాజీ మార్గాన్ని ప్రోత్సహించడం ద్వారా సురక్షిత, శీఘ్ర పరిష్కారం పొందడం కోసం కుటుంబ న్యాయస్థానాలు ఏర్పాటుచేయబడ్డాయి.

కుటుంబ న్యాయస్థానాలు, సంప్రదింపులు మరియు రాజీ అనే రెండు స్థంభాలపై నిలబడ్డాయి. కుటుంబ వివాదాలలో మునిగిన వారు సయోధ్య కుదుర్చుకోవాలంటే కుటుంబ న్యాయస్థానము యొక్క వాతారవణం ఒత్తిడి రహితంగా, సామరస్యాన్ని ఆహ్వానించే విధంగా ఉండాలి. అంతే కాకుండా, చాలామటుకు కక్షిదారులు పసికందులతో, చిన్న పిల్లలతో న్యాయస్థానానికి వస్తారు. తమ కుటుంబ పెద్దల మధ్య వివాదమే వారిని మానసిక కుంగుబాటుకు గురిచేస్తుంది. న్యాయస్థాన ప్రాంగణం వారి వ్యధలను పెంచేదిగా ఉండరాదు. అందుచేతనే, గౌరవనీయులైన భారత సర్వోత్తమ న్యాయస్థానము వారు కుటుంబ న్యాయస్థానము యొక్క వాతావరణం ఎలా ఉండాలనే విషయంలో కొన్ని సూచనలు చేసారు.

### కుటుంబ న్యాయస్థానములో కల్పించిన సదుపాయాలు

కౌన్సెలింగ్ గదులు: శాంతియుత వాతావరణములో కౌన్సెలింగ్ గదులలో కక్షిదారులు తమ సమస్యలను చర్చించుకోవచ్చు, కౌన్సెలర్ వారి సమస్యలపై సలహాలు ఇవ్వవచ్చు.

పిల్లల కోసం శిశు గదులు.

పసిపిల్లలకు పాలిచ్చే గదులు

పిల్లల ఆటస్థలం

స్త్రీలు మరియు పిల్లల కోసం విడి విడి వాష్‌రూములు.

సాక్ష్యాలు నమోదు చేయడానికి వీడియో కాన్ఫరెన్సింగ్ సదుపాయం.